క్లుప్తంగా

గడ్డం సమ్మయ్యకు సత్కారం



దేవరుప్పుల: కేంద్ర ప్రభుత్వం గడ్డం సమ్మయ్యకు ఇవ్వబోయే పద్మశ్రీ పురస్కారంతో చిందు యక్షగాన కళలకు ఊపిరిలూదినట్టయిందని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘన సత్కారం చేసి జ్ఞాపికను అందించారు. స్కై ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, గడ్డం సోమరాజు, హిమగిరి, మురళీకృష్ణ ఉన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి



బచ్చన్నపేట: మండలంలోని గోపాల్‌నగర్ గ్రామం చిన్నరామన్‌చర్ల రెవెన్యూ పరిధిలోని 174 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి లేని పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బాల్నె వెంకటమల్లు, పర్వతం నర్సింహులు, రావుల రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జనగామ రూరల్: ఈనెల 19వ తేదీన భువనగిరిలో నిర్వహించనున్న పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశానికి మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడుగద్దెల కిషోర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో పూలే అధ్యయన వేదికలోనిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజు, ప్రశాంత్, సోమరాజు, తేజ తదితరులు ఉన్నారు.

క్విజ్ పోటీలతో విజ్ఞానం

స్టేషన్‌ఘన్‌పూర్: క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం, విజ్ఞానం పెంపొందుతుందని లయన్స్‌క్లబ్ రెండో ఉప గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ధీర, స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేముల దేవేందర్ మెమోరియల్ క్విజ్ పోటీలను స్థానిక సెయింట్‌థామస్ హైస్కూల్‌లో నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల స్థాయి క్విజ్ పోటీలలో 12 పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరుకాగా గెలుపొందిన వారికి శనివారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కేసీ జాన్‌బన్నీ, నెల్లుట్ల రమాదేవి, యువాన్‌జాన్, ఆమంచ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీకి కృషి

పాలకుర్తి టౌన్: రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించేలా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి కోరారు. శనివారం పాలకుర్తిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు మాదాసు హరిదాసు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ భర్తపై కేసు

రఘునాథపల్లి: అక్రమ మట్టి రవాణాపై మైనింగ్, ఇతర అధికారులకు ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటూ బెదిరించిన రఘునాథపల్లి ఎంపీటీసీ భర్త పేర్నె రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చాగర్ల రఘుపతి శనివారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎంపీటీసీ భర్త రవి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్‌కు నిడిగొండ రైల్వే గేట్ నుంచి అనుమతి లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నాడు. ఈ విషయమై స్థానికుడు ఠాకూర్ జ్ఞానేష్‌సింగ్ ఇటీవల మైనింగ్, ఇతర శాఖల అధికారులకు ఫిర్యాదు చేశాడు. తనపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ రవి మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి జ్ఞానేష్‌సింగ్ వద్దకు వెళ్లి.. ఫిర్యాదును ఉపసంహరించుకోవాలి.. లేదంటే చంపేస్తానని బెదిరించాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాలపై..

లింగాలఘణపురం: మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న కుందారానికి చెందిన గంగపురం మహేందర్‌కు చెందిన ట్రాక్టర్‌తో పాటు నెల్లుట్లకు చెందిన రెండు ఆటో ట్రాలీలపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఇసుక అక్రమంగా తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

‘భోజన’ బిల్లులు అందక వెతలు

- అప్పులు చేసి వంట చేయడం నిలిపివేసిన నిర్వాహకులు
- ఇంటి నుంచి లంచ్ బాక్సులు తెచ్చుకుంటున్న విద్యార్థులు

తరిగొప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై నీలినీడలు అలుముకున్నాయి. మండల పరిధిలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ఐదు నెలలుగా బిల్లులు రాకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయి అవస్థలు పడుతున్నారు. సకాలంలో బిల్లులు అందక వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఐదు నెలలుగా ఏజెన్సీలకు బిల్లులు అందడం లేదు. దీనికి తోడు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగిపోవడం, అప్పులు చేసి మధ్యాహ్న భోజనం నిర్వహించేదుకు ఏజెన్సీ నిర్వాహకులు చేసేది లేక చేతులెత్తేశారు. మండల వ్యాప్తంగా 23 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 3 హైస్కూల్స్, 3 ప్రాథమికొన్నత, 6 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అయా పాఠశాలలో కలిసి సుమారుగా 1,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇదిలా ఉండగా కేవలం ఒక మండలకేంద్రంలోని బాలబాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ ఏజెన్సీకి మధ్యాహ్న భోజనం, అల్పాహారం వడ్డనకు సంబంధించి సుమారుగా రూ.2.40 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. మండల వ్యాప్తంగా భోజన ఏజెన్సీకులకు రూ.5 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గత ఐదు నెలలుగా బిల్లులు పెండింగ్ ఉండడంతో చేసేది లేక ఏజెన్సీ నిర్వాహకులు గత రెండు రోజులుగా మధ్యాహ్న భోజనం నిర్వహణ చేపట్టడంలేదు. నిర్వాహకులు శుక్రవారం మధ్యాహ్నం వంట చేయకపోవడంతో చేసేది లేక ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి తయారుచేసిన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించగా శనివారం విద్యార్థులు ఇంటి నుంచే లంచ్ బాక్సులు తీసుకొని రావాల్సిందిగా సూచించారు. దీంతో విద్యార్థులు లంచ్ బాక్సులు తీసుకుని వచ్చి పాఠశాలలో తిన్నారు. సంబంధిత అధికారులు, పాలకులు చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులు కోరుతున్నారు.



ఇంటి నుంచి లంచ్ బాక్సులు తెచ్చుకొని తింటున్న విద్యార్థులు

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



ఎన్ని రోజులు అప్పులు చేసి మరీ మధ్యాహ్న భోజన నిర్వాహణ చేపడతాము. తలకు మించిన భారం అయ్యింది. సరుకులు ఉద్దెర ఇచ్చిన కిరాణం షాపు వారు ఆగడం లేదు. వచ్చే రూ.3 వేలు కమిషన్ కోసం మధ్యాహ్న భోజన నిర్వాహణ చేస్తే అప్పులోళ్లు ఇంటికి రావడంతో ఇంటిలో గొడవలు జరుగుతున్నాయి.

- చిలువేరు రాజేశ్వరి, ఏజెన్సీ నిర్వాహకురాలు, తరిగొప్పుల

ఇంటి నుంచి లంచ్ బాక్స్ తెచ్చుకున్నాం



ఉపాధ్యాయుల సూచన మేరకు ఇంటి నుంచే లంచ్ బాక్సులు తెచ్చుకున్నాం. రెండు రోజులుగా మధ్యాహ్న భోజన నిర్వహణ ఏజెన్సీ వారు భోజనం తయారు చేయడం లేదు. ఒక రోజు ఉపాధ్యాయులు చేశారు. ఈ రోజు మీమే లంచ్ బాక్సులు తెచ్చుకున్నాం.

- భూక్య ప్రవీణ్, విద్యార్థి

సైన్స్‌పై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి



మాట్లాడుతున్న మారుతి

జనగామ రూరల్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం భూపతి అన్నారు. ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. శనివారం మండల స్థాయి సైన్స్ ఆన్‌లైన్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో పి.మోక్షిత, జి.సుశీల్, ఎ.వీక్షిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు. మండల నోడల్ అధికారి రాజేందర్, ఎఫ్‌పీఎస్టీ జిల్లా అధ్యక్షుడు డి.గోపాల కృష్ణ, కె.రవీందర్, బాలరాజు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు...

తరిగొప్పుల: పాఠశాల స్థాయి నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిచుకోవాలని హెచ్‌ఎం వాంకర్ రాంచందర్ అన్నారు. ఉమ్మడి ఎఫ్‌పీఎస్టీ, టీబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. కాగా, కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినులు లెంకపోతుల తనుషా, నకీర్త నిహారిక ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈనెల 20న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లకు హాజరవుతారని చెప్పారు. ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, ఎర్ర అరుణ జ్యోతి, తిప్పని శోభారాణి పాల్గొన్నారు.

వీఎస్‌ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ: జిల్లా కేంద్రం ఏకశిల డిగ్రీ కళాశాలలో శనివారం మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చెంచారపు భరత్‌రెడ్డి వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించే విద్యార్థులకు ఎప్పుడు తన వంతు సహకారం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చేలా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. వీఎస్‌ఎఫ్ ప్రతినిధులు ప్రవీణ్, అనిల్ చౌహాన్, నాగులపల్లి సంపత్, ఉపేందర్, రెహమాన్, క్రాంతి పాల్గొన్నారు.

నిధులు ఎలా డ్రా చేస్తారు?

- కోరం లేక సొసైటీ మహాజన సభ వాయిదా

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ కోరం లేక వాయిదా పడింది. శనివారం సొసైటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ చీమలపాటి రవీందర్ అధ్యక్షతన మహాజన సభ ప్రారంభం కాగా 3,400 మంది సభ్యులకు గాను 100 మంది సభ్యులు కూడా హాజరు కాలేదు. దీంతో కోరం లేనందున సభ వాయిదా వేస్తున్నట్లు సీఈఓ ప్రసాద్ తెలిపారు. కాగా, సభకు హాజరైన సొసైటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు రాపోలు రామ్మూర్తి, ఓరుగంటి మనోహర్ తదితరులు సొసైటీలో జరిగిన అవినీతిపై చైర్మన్‌ను నిలదీశారు. పాలకవర్గం ఉన్నా చట్ట విరుద్ధంగా నిధులు డ్రా చేసి అవినీతికి పాల్పడిన డీసీఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సొసైటీలో జరిగిన అవినీతి నేపథ్యంలో సభలో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఎస్సై చాగర్ల రఘుపతి సిబ్బందితో పర్యవేక్షించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ దివ్య, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమాశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ మూడు ధర్మా, డైరెక్టర్లు అయిత జయరాములు, కడుదుల విజయ, గూడెల్లి మహేష్, గొరిగె వెంకటేశ్వర్లు, జిట్టె వీరస్వామి, ఇల్లందుల రవి, సల్లా దామోదర్‌రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీందర్

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బింగి ఇంద్ర అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బీఆర్‌ఎస్ గ్రామ నాయకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం అందజేశారు. గజ్వేల్‌లోని న్యూరో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇంద్రను శనివారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5వేల సాయం చేసి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు.

ఆర్‌ఎంపీ కుటుంబానికి..



జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ ఎండీ రషీద్ ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబుతో పాటు గ్రామస్తులు రూ.లక్ష ఆర్థిక సాయం శనివారం అందజేశారు. రమేష్, రవికుమార్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి..

పాలకుర్తి: మండలంలోని గూడూరు మాజీ ఉపసర్పంచ్ సంఘం సోమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో రూ.16,100 సాయం శనివారం అందజేశారు. ఫౌండేషన్ కమిటీ సభ్యులు మంద కొమురయ్య, లింగంపల్లి రామస్వామి, గాందె సోమయ్య, చిక్కుడు రాములు, అనుముల మహేందర్, విష్ణుమూర్తి, డాక్టర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బచ్చన్నపేట: రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో ధూప దీప నైవేద్యం పథకం కింద అర్చకులుగా పని చేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ఖాళీగా ఉన్న ఆలయాల్లో నియామకాలు చేపట్టాలని అర్చక సంఘం మండల అధ్యక్షుడు ఛండీశ్వర్ కోరారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ధూపదీప నైవేద్యం కింద పని చేస్తున్న అర్చకులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కొత్తగా నియమితులైన వారికి జీతాలు ఇస్తూ, ఈ పథకాన్ని మరిన్ని ఆలయాలకు విస్తరింపజేయాలని అన్నారు. ఈ నెల 20వ తేదీన తలపెట్టిన చలో సెక్రటేరియేన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అర్చకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి అర్వపల్లి కృష్ణశర్మ, అర్చకులు జంగిలి ఆంజనేయులు, ఆనంద్, రాజేశ్వర సిద్దిరాములు, భద్రయ్య, బాలమల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్: కేక్ కట్ చేస్తున్న కడియం కావ్య

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నేత కేసీఆర్ అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టిన పరిపాలన దక్షకుడు కేసీఆర్ అని కొనియాడారు.

-సాక్షి నెట్‌వర్క్



నర్మెటలో..



బచ్చన్నపేటలో ..



జనగామ: కేక్ తినిపిస్తున్న నాయకురాలు



రఘునాథపల్లిలో..



తరిగొప్పులలో..



లింగాలఘణపురంలో..



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ)లో..



పాలకుర్తి: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



దేవరుప్పలలో..



కొడకండ్ల: కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హాస్టల్ ప్రారంభించాలని ఏబీవీపీ ధర్నా

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ శివారులోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో హాస్టల్‌ను పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ధర్నా నిర్వహించారు. ముందుగా మోడల్ స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించిన ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు అనంతరం శివునిపల్లి-నమిలిగొండ ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ పసునూరి సందీప్ మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో గతంలో హాస్టల్‌ను నిర్వహించారని, రెండు సంవత్సరాల క్రితం వసతి గృహాన్ని మూసి వేశారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల్ని గుర్తించి తక్షణమే హాస్టల్‌ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, విషయం తెలుసుకున్న ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో అట్ల రాజు, గోనెల రాజు, నవీన్‌కుమార్, వినయ్, గణేష్, ప్రణయ్, హరీష్, పవన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న నాయకులు, విద్యార్థులు

చదువుతోనే సమాజంలో గుర్తింపు

కొడకండ్ల: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, చదువులో బాలికలు ముందుంటారు అనే నానుడికి అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువుల కలలను సాకారం చేస్తూ ఉన్నత ఖ్యాతిని గడించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. శనివారం గిర్నితండలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన వార్షిక వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగితే విజయాలు మీ చెంతకు చేరుతాయని, ఉన్నత చదువులకు తాను తోడుంటానని, మీ కలలను సాకారం చేసుకోవాలన్నారు. పిల్లల విద్యాభివృద్ధి బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తాను చేయూతనిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో ఝాన్సీరెడ్డి

బీసీ కులగణన హర్షణీయం

స్టేషన్‌ఘన్‌పూర్: అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన కోసం తీర్మానం ప్రవేశపెట్టడం సర్వత్రా హర్షణీయమని యూత్‌కాంగ్రెస్ నియోజవకర్గ అధ్యక్షుడు బస్వగాని అనీల్‌గౌడ్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, బీసీ కులగుణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం సంతోషకరమన్నారు.

పాలకుర్తి టౌన్: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు శనివారం వారు పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి బైకాని బలేష్ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి క్షీరాభిషేకం చేశారు. ఓబీసీ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలువేరు కృష్ణమూర్తి, రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్, అనుముల మల్లన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరిదాసు, భూమ రంగయ్య, సలేంద్ర వెంకటయ్య, పెనుగోండ రమేష్, కమ్మగాని నాగయ్య పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: జ్యోతిరావు పూలే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల: జనాభా దామాషా ప్రకారం సామాజిక, ఆర్థిక రాజకీయాల్లో వాటా పొందేందుకు దోహదపడే బీసీ కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేపడంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్మెట: మండలకేంద్రానికి చెందిన ముక్కెర బాలరాజు(38) ఇటీవల ఆత్మహత్యకు పాల్పడగా, అనారోగ్యంతో ఆమెడపు మల్లారెడ్డి (80) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫరీదుల యాదయ్య, బండి అశోక్, చెవుల పరశురాములు, దేవులపల్లి భాగ్యమ్మ, కన్నెబోయిన రామకృష్ణ, వలబోజు శ్రీనివాస్, గొట్టె వెంకటయ్య, పల్లె ప్రభుదాసు, కొన్నె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట: మండలంలోని ఆలింపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీ పడగా ఎంపికను నిలిపివేశారు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా పర్వతం పాపయ్య, బాలయ్య, బాబు, ప్రధాన కార్యదర్శి నాగుల్, సంతోష్, యూత్ అధ్యక్షుడిగా పారుపల్లి సంపత్, ఉపాధ్యక్షులు పాకాల కరుణాకర్, దూడల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దండ్యాల సందీప్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ఉపేందర్

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ వెంకటేశ్వరగార్డెన్‌లో శనివారం కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు ఎండీ అబ్బాస్‌మియా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై ఎస్సీసెల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిప్పారపు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా తూడి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. నాయకులు గంగిడి నర్సింహారెడ్డి, లింగాల జోగారెడ్డి, లింగాజీ, గంగిడి లక్ష్మారెడ్డి, పెద్దగోని అంజయ్య, బీర్రు నర్సింహులు, ఎలపాటి రాంరెడ్డి, బొమ్మ వీరస్వామి, పెద్దగోని శ్రీనివాస్, కోల సత్యనారాయణ, సేవెల్లి వెంకన్న, చింత సుందర్, కొమ్మగళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘సిరిసిల్ల’ నియామకంపై హర్షం

దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడంపై కాంగ్రెస్ ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సిరిసిల్ల రాజయ్యకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫైనాన్స్ విభాగంలో ప్రాధాన్యత ఇవ్వడంలోనే సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన దక్షతకు అద్దం పడుతుందన్నారు.

మట్టిరోడ్డు పనులు ప్రారంభం

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగట్టు (మబ్బుగుట్ట) సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం వరకు ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు సొంత ఖర్చులతో మట్టి రోడ్డు పనులను శనివారం జాతర కమిటీ చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, శివరాత్రి శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

జఫర్‌గఢ్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులకు స్థానిక ఎస్సై మహేందర్ పరీక్ష సామగ్రి శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కస్తూర్బాలో..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం పదో తరగతి విద్యార్థులకు సేవలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహాన్ పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. హాస్టల్ ప్రత్యేకాధికారిణి సుకన్య పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలి

కొడకండ్ల: పిల్లలకు క్రమం తప్పకుండా నిర్దేశిత వయస్సు ప్రకారం వ్యాక్సిన్ వేయించాలని డాక్టర్ హరికృష్ణ అన్నారు. శనివారం రామవరం సబ్‌సెంటర్ పరిధిలోని పాకాల గ్రామంలో నిర్వహించిన సీహెచ్‌ఓ దయాకర్, ఎఎన్‌ఎం అరుణ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

జఫర్‌గఢ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ శ్రీధర్‌స్వామికి ఎంపీపీ రడపాక సుదర్శన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామికు శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలి

కొడకండ్ల: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు ఎక్కువ జరిగేలా సిబ్బంది కృషి చేయాలని ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్‌గౌడ్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు.

ఉమ్మడి పర్యవేక్షణతోనే పిల్లల అభ్యున్నతి

దేవరుప్పుల: మారుతున్న సమాజ పరిస్థితులను అధిగమించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణతోనే పిల్లల అభ్యున్నతి సాధ్యమని విద్యాశాఖ మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(చెర్ల)లో హెచ్‌ఎం అంబటి అంజయ్య అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఆర్‌పీ బుర్ర యాకస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.